



రైల్వే గేటు పడడంతో ఆగిన అంబులెన్స్

రైల్వే గేట్లతో అవస్థలు

» అంబులెన్స్‌ల

రాకపోకలకూ అంతరాయం

వికారాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న రైల్వే గేట్ల వద్ద ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారు. రామయ్యగగూడ రైల్వే గేటు, అనంతగిరి వెళ్లే మార్గంలోని రైల్వే గేటు గంట గంటకు పడడం రైళ్ల రాకపోకలు పెరగడంతో అత్యవసర సమయాల్లో అవస్థలు పడుతున్నారు. గేటు పడడంతో ఆదివారం ఓ అంబులెన్స్ 15 నిమిషాలు అక్కడే ఆగాల్సిన పరిస్థితి. ఇలాంటి సంఘటనలు నిత్యం అత్యవసర పరిస్థితుల్లో ఎదుర్కొంటున్నారు. స్థానిక ఎంపీ చొరవ తీసుకొని ఈ మార్గాల్లో శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుని బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగిలో 1.49లక్షల ఎకరాలకు

రైతు భరోసా

పార్టీలకతీతంగా ఇళ్లు మంజూరు

» డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పరిగి నియోజకవర్గంలో 1.49 లక్షల ఎకరాలకు రైతుభరోసా వస్తుందని డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం సంపూర్ణంగా 26వ తేదీ నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం పరిగిలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో రూ.5.90 లక్షల ఎకరాల సాగుకు అనువైన భూములు ఉన్నాయని, అయితే సర్వే ద్వారా కేవలం ఆరు వేల ఎకరాలు మాత్రమే పెట్టుబడి సాయం కట్ అవుతుందన్నారు. అదికూడా నాలా, వెంచర్లు ఏర్పాటు చేసిన భూములకు మాత్రమేనని తెలిపారు. ప్రతి రైతుకు 26వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో ఎకరాకు ఆరు వేల చొప్పున జమ చేస్తామన్నారు. జిల్లాలో మొత్తం రూ.700 కోట్లు రైతుల ఖాతాల్లో జమ కానుందని తెలిపారు. రైతుభరోసాతోపాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్‌కార్డుల జారీ ఈ నెలలోనే ప్రారంభవుతుందని తెలిపారు.

7,773 కొత్త రేషన్ కార్డులు

ఇందిరమ్మ ఇళ్లను పార్టీలకతీతంగా మంజూరు చేస్తామమని తెలిపారు. పరిగిలోనే ఏడు వేల ఇళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. అలాగే 7,773 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. 26 నుంచి నిర్వహించే గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పరిగి-వికారాబాద్, పరిగి- షాదగనగర్, గడిసింగాపూర్- రంగారెడ్డి పల్లి వరకు రోడ్ల విస్తరణ రూ.340 కోట్ల మంజూరు వచ్చిందన్నారు. పరిగి మునిసిపాలిటిలోనే రూ.41 కోట్లతో పనులు ప్రారంభించామని చెప్పారు. సమావేశంలో పరిగి ఏఎంసీ చైర్మన్ బి.పరుశరాంరెడ్డి, దోమ, పూడూరు మండలాల పార్టీ అధ్యక్షులు విజయ్‌రెడ్డి, సురేందర్, నాయకులు ముజీబ్ ఉర్ రహమాన్, నర్సిరెడ్డి, అనెం అంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, అక్బర్, అశోక్, యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కీసర రూరల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి) : మున్సిపాలిటీలని ఆదర్శవంతగా తీర్చిదిద్దాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆదివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లోని పలు వార్డుల్లో రూ.2.41కోట్లతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ప్రజలకు మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత, కమిషనర్ నాగమణి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో డయాలసిస్ రోగుల సంఖ్య రోజురోజుకూ క్రమంగా పెరుగుతోంది. అందుకు సరిపడా ఆస్పత్రుల్లో బెడ్లు లేకపోవడంతో రోగులు నానా అవస్థలు పడుతున్నారు. జిల్లాలో తాండూరు, పరిగి, వికారాబాద్, కొడంగల్ ఏరియా ఆస్పత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయి. అన్ని కేంద్రాల్లోనూ బెడ్ల కొరత వేధిస్తోంది. అధునాతన యంత్ర పరికరాలతో డయాలసిస్ చేస్తున్నప్పటికీ చాలీచాలని బెడ్లతో రోగులకు తిప్పలు తప్పడం లేదు. గతేడాది జిల్లాలో 350 మంది రోగులుండగా.. ఈ ఏడాది ఆ సంఖ్య సుమారు 500 వరకు చేరింది. దీనికితోడు ప్రైవేటులో డయాలసిస్ కేంద్రాలు లేక పోవడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స కోసం ఎదురుచూస్తున్నారు.

డయాలసిస్ గుబులు

రోగులు ఎక్కువ.. బెడ్లు తక్కువ!

- జిల్లాలో 500కు చేరిన రోగుల సంఖ్య
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో అరకొర బెడ్లు
- పెంపునకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- సేవలకు తప్పని ఎదురుచూపులు
- సీఎం సొంత జిల్లాలో ఇదీ రోగుల దుస్థితి



తాండూరు, జనవరి 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని డయాలసిస్ రోగులకు ఆస్పత్రుల్లో సరిపడా బెడ్లు లేక సకాలంలో చికిత్స అందడం లేదు. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. తాండూరు జిల్లా ఆస్పత్రిలో 2017లో ఎనిమిద బెడ్లతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు సుమారు 20 వేల మంది వరకు రోగులు ఈ సెంటర్‌లో సేవలు పొందారు. ఇక్కడ షిఫ్ట్ సిస్టమ్‌లో రోగులకు డయాలసిస్ చేస్తున్నారు. ప్రస్తుతం షిఫ్ట్ సిస్టమ్‌లో కూడా రోగులకు బెడ్లు దొరక్క తాండూరులో 20 మంది వరకు రోగులు నిత్యం వెయిటింగ్‌లో ఉంటున్నారు. ఈ పరిస్థితి తాండూరుతోపాటు కొడంగల్, వికారాబాద్, పరిగి ఆస్పత్రుల్లోనూ ఉంది. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే డయాలసిస్ కేంద్రాలు అందుబాటులో ఉండగా బెడ్లు సరిపోని కారణంగా డయాలసిస్ చేయించుకునేందుకు రోగులు హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఈ రోగులు వారానికి రెండుసార్లు తప్పనిసరిగా డయాలసిస్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రైవేటు ఆస్పత్రిలో ఒక్కసారి డయాలసిస్ చేయించుకుంటే రూ.3 వేల వరకు ఖర్చవుతుంది. వాహనంలో వెళ్తే అదనంగా

మిగతా 8వ పేజీలో...

బెడ్లు పెంపునకు డిమాండ్

తాండూరు జిల్లా ఆస్పత్రిలో ప్రస్తుతం డయాలసిస్ రోగుల కోసం ఎనిమిది బెడ్లు, వికారాబాద్ ఏరియా ఆస్పత్రిలో ఐదు, పరిగి ఆస్పత్రిలో ఐదు, కొడంగల్ ఆస్పత్రిలో ఐదు బెడ్ల చొప్పున ఉన్నాయి. ప్రతి డయాలసిస్ కేంద్రంలో అదనంగా మరో ఐదు బెడ్లను అప్‌గ్రేడ్ చేయాలని వైద్య విధాన పరిషత్‌కు ప్రతిపాదనలు పంపించారు. అయితే, వికారాబాద్ ఆస్పత్రికి మరో ఐదు బెడ్లు మంజూరైనట్లు తెలుస్తోంది. జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, గడ్డం ప్రసాద్ శాసనసభ స్పీకర్‌గా కొనసాగుతున్నారు. ఇరువురు రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆస్పత్రుల్లో బెడ్ల సంఖ్యను పెంచాలని ప్రజలు, రోగులు కోరుతున్నారు.



తాండూరు ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం

ప్రతిపాదనలు పంపించాం



ఈ మధ్యకాలంలో కిడ్నీ రోగుల సంఖ్య పెరుగుతోంది. వంశపారంపర్యంగా లేదా బీపీ, షుగర్‌పై నియంత్రణ లేకపోవడంతో ఈ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు. డయాలసిస్ కోసం బెడ్ల పెంపుపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. తాండూరులో ఎపెక్స్ ద్వారా డయాలసిస్‌ను నిర్వహిస్తున్నాం. టెండర్ పొంది సేవలు అందిస్తున్న ఎపెక్స్‌కు ఆస్పత్రి నుంచి ఓ గది, నీరు, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాం. పరికరాలు, వైద్య సిబ్బందిని ఎపెక్స్ వారే నియమించుకుంటారు.

- డాక్టర్ రవిశంకర్, సూపరింటెండెంట్, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, తాండూరు

బెడ్ల వివరాలు (ఆస్పత్రి వారీగా)		
	తాండూరు	08
	వికారాబాద్	05
	పరిగి	05
	కొడంగల్	05
	మొత్తం	23



కల్తీతో హాని కలిగిస్తే

కఠిన చర్యలు

» ఎస్పీ నారాయణ రెడ్డి

» వికారాబాద్, ధారూర్‌లోని బేకరీల్లో తనిఖీలు

వికారాబాద్, ధారూరు/ జనవరి19(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ పట్టణంలోని కేక్ అండ్ బేకర్స్ దుకాణంలో తనిఖీ చేసి గడువు ముగిసిన, అపరిశుభ్రంగా ఉన్న వస్తువులను పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్పీ నారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన ఈ దాడుల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్ గడువు తీరిన వాటిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే ధారూరులోని న్యూ బెంగళూర్ బేకరీలో చేసిన తనిఖీల్లోనూ గడువు తీరిన కలర్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బేకరీల యజమానులు మానుశ్, సచిన్‌లపై కేసు నమోదు చేశారు. ప్రాణాలకు కలిగించే ఆహార పదార్థాలను అమ్మినా, తినుబండారాలు తయారు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రేషన్‌కార్డుల జారీ.. నిరంతర ప్రక్రియ

» కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయ చేసుకుంటూ వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నుంచి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 నుంచి నిర్వహించే గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటామన్నారు. ప్రజా పాలన ఫారంలతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఇళ్ల కోసం



ధన్నారంలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

గ్రామ సభల్లో, ప్రజాపాలన సేవ కేంద్రాల్లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

క్షేత్రస్థాయి పరిశీలన 20వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ సర్వే చేస్తున్న అధికారులకు సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అర్హుల గుర్తింపునకు నిర్వహిస్తున్న ఫీల్డ్ సర్వేను ఆదివారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ధన్నారం గ్రామంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరగా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ లక్ష్మీనారాయణ, కమిషనర్ జాకీర్ అహ్మద్, ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

పూడూరులో సర్వే పరిశీలన

పూడూరు: మండల కేంద్రంలో రేషన్‌కార్డుల సర్వేను కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటిలోగా రేషన్ కార్డుల సర్వే పూర్తి కావాలన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి అభిప్రాయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ భరత్ ఉన్నారు.

పరిగిలో దొంగల భయం!
వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
పగలు రెక్కీ.. రాత్రి ఇళ్లలో చోరీలు
పెరుగుతున్న చైన్ స్నాచింగ్‌లు
పోలీసులకు చిక్కకుండా తస్కరణ
కేసుల ఛేదనలో విఫలమవుతున్న పోలీసులు
7

నిలువ నీడ కరువు
దుద్యాలలో బస్‌షెల్టర్ లేని దుస్థితి
ప్రధాన కూడళ్లలో కనిపించని షెల్టర్లు
ప్రయాణికులకు తప్పని పాట్లు
8



సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

కొడంగల్ / కొడంగల్ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. ఆదివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలో సాగులో ఉన్న భూములు, వ్యవసాయేతర భూములను ఆయన పరిశీలించారు. అర్హులైన రైతులకు ప్రభుత్వం రైతు భరోసా కింద 26 నుంచి పెట్టుబడి సాయం అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఏఈవో రాజు రాథోడ్ పాల్గొన్నారు. అదే విధంగా కొత్త రేషన్ కార్డుల సర్వేను తహసీల్దార్ విజయ్ కుమార్‌తో కలిసి కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ధారూరులో బోనాల వైభవం

ధారూరు, జనవరి19(ఆంధ్రజ్యోతి): ధారూరులో మైసమ్మ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామ దేవత మైసమ్మకు అభిషేక పూజలు చేసి హారతినిచ్చారు. సాయంత్రం మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయానికి డప్పులతో ఊరేగింపుగా వెళ్లారు. పోతురాజుల విన్యాసాలు, ఏర్పలమ్మ భవిష్యవాణి అలరించాయి. కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో అమ్మవారి ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.



బోనాలతో ప్రదక్షిణ చేస్తున్న మహిళలు

పోటెత్తిన భక్తజనం

ఘనంగా గట్టుమైసమ్మ జాతర

» జనసంద్రమైన ఆలయ పరిసరాలు

» అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ ఈటల

ఘట్‌కేసర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ గట్టుమైసమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. సంక్రాంతి పండుగ తరువాత వచ్చే ఆదివారం ఈ జాతరను నిర్వహించడం ఆనవాయితీ. శనివారం అర్ధరాత్రి నుంచే జాతర క్రతువు ప్రారంభమై ఆదివారం రాత్రి వరకు నిర్వహిస్తారు. భక్తుల ప్రత్యేక పూజలతో పాటు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య జనాలు భారీగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. దీంతో ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఈ సందర్భంగా అమ్మవారిని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, మాజీ జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అమ్మవారిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తజనం



అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పచ్చికుండపై నిల్చొని భవిష్యవాణి

గట్టుమైసమ్మ జాతరలో వినిపించే భవిష్యవాణికి ప్రత్యేకత ఉంటుంది. ధ్వజస్తంభం వద్ద పచ్చి కుండపై కొత్తచాటను ఏర్పాటు చేసి దానిపై నిలబడి పూనకంతో భవిష్యవాణి వినిపించాడు. భక్తులు తనను భక్తితో కొలిస్తే కోరిన కోరికలను తీరుస్తానని వివరించారు. అలా కాకుండ ఇక్కడ తనను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశాడు. జాతరలో పోతరాజు రంగప్రవేశం, శివసత్తులు పూనకంతో హాహాకారాలు చేస్తూ అలరించారు. డప్పుల మోతలతో పోతరాజు రాగానే అతనితో కలిసి భక్తులు నృత్యాలు చేశారు. జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశారు. మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి అక్కడే ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

మామిడిపల్లికి బస్సులను పునరుద్ధరించండి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మామిడిపల్లి గ్రామానికి బస్సులను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషకు లేఖ రాశారు. ఈ సిఫార్సు లేఖను ఆదివారం కాంగ్రెస్ నాయకులు కొమ్ము కృష్ణ, సీతారాములు, మల్లేష్ తదితరులు డీఎంకు వినతిపత్రం అందజేశారు. షాద్‌నగర్ డిపో నుంచి నడిచే మామిడిపల్లి గ్రామ బస్సులను రద్దు చేయడంతో గ్రామాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. షాద్‌నగర్ డిపో నుంచి చెర్ల అంతిరెడ్డిగూడ, అప్పారెడ్డిగూడ, వీర్లపల్లి, మొదళ్లగూడ, మసీదు మామిడిపల్లి, గుడి మామిడిపల్లి, మామిడిపల్లి గ్రామానికి ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సులను నడిపించాలని కోరారు.

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

లబ్ధిదారుల ఎంపిక సమగ్రంగా నిర్వహించాలి



చౌదరిగూడలో మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో సరిత

చౌదరిగూడ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతూ ఈనెల 26న ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను సమగ్రంగా నిర్వహించాలని షాద్‌నగర్ ఆర్డీవో ఎస్ఆర్ సరిత అధికారులకు సూచించారు. ఆదివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో అధికారులు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వేను ఆమె పరిశీలించారు. ఈనెల 20వ తేదీలోపు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించే గ్రామసభలో సాగుకు యోగ్యం కానీ భూముల వివరాల జాబితాను ప్రదర్శించాలని, ఏమైనా అభ్యంతారాలుంటే స్వీకరించాలని సూచించారు. తహసీల్దార్ జగదీశ్వర్, ఏవో రాజేందర్‌రెడ్డి, ఏఈవో స్వాతి ఉన్నారు.

గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్యసేవలు



అంకుశాపూర్‌లో నిర్వహించిన ఉచితవైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న మహిళ

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంత ప్రజలకు నీలిమా ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆస్పత్రి సీవోవో సూర్యదేవర నీలిమా తెలిపారు. అంకుశాపూర్‌లో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఘట్‌కేసర్, బీబీనగర్, పోచంపల్లి, బొమ్మలరామారం తదితర మండలాల్లో 82 ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించి దాదాపు 40వేల మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు. వైద్యపరీక్షలు చేయించుకుని కార్డు పొందిన వారికి ఆస్పత్రిలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో 541 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నీలిమా ఆస్పత్రి వైద్యులు, క్యాంపు నిర్వాహకుడు ఎడ్ల భరత్‌రెడ్డి, నాయకులు బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావు, బద్దం నర్సింహారెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, కాళిదాస్‌గౌడ్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

శుద్ధ జలాలతో సంపూర్ణ ఆరోగ్యం



నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): శుద్ధ తాగుజలాలు సంపూర్ణ ఆరోగ్యానికి ఉపకరిస్తాయని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పన, కల్వకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి ఐక్యత ఫౌండేషన్ ధ్యేయమని అన్నారు. కుప్పగండ్ల గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ఆదివారం రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తెలుసుకొని సొంత నిధులతో నీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని స్థానికులు సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. సీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి, మొక్తాల రమేశ్, దామోదర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీను, సాగర్, రమేశ్ యాదవ్ రమేశ్, ప్రభాకర్ సాగర్, శివరాజ్ గౌడ్, శ్రీధర్, జంగయ్య, గణేశ్, కృష్ణ, బాల్‌రాజ్, మురళియాదవ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ అండతోనే కబ్జాలు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ధన బలం, రాజకీయ అండతోనే బిల్డర్ వెంకటేష్ భూముల కబ్జాకు పాల్పడుతున్నారని మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెములలో ఏకశీలనగర్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్లు 739నుంచి 749వరకు గల 149 ఎకరాల్లో 1985లో ఏకశీలనగర్ పేరుతో వెంచర్ చేశారని, అప్పటి నుంచి ప్లాట్లుగా వస్తున్న భూమిపై బిల్డర్ వెంకటేష్ కన్ను పడిందన్నారు. 2007లో అతడు తప్పుడు పత్రాలు సృష్టించి సర్వేనెంబర్లు 739 నుంచి 742 వరకు గల 47 ఎకరాల 25 గుంటల భూమికి పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన ప్లాట్ల ఓనర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తెలిపారు. వెంకటేష్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అండతోనే మండలంలో కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ప్లాట్ల ఓనర్లకు ఇళ్లు కట్టించేంత వరకు తాను అండగా ఉంటానని మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి భరోసా కల్పించారు. ప్లాట్ల ఓనర్స్‌వైపే న్యాయం ఉందని, ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని ఏకశీలనగర్ ప్లాట్ల ఓనర్స్‌కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ల ఓనర్స్ అసోసియోషన్ సభ్యులు జుబేరే అక్రం, శివారెడ్డి, ఆమీర్ అక్రం, శ్రీనివాస్‌చారి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

మాల మహానాడు నాయకుడిపై చర్యలు తీసుకోవాలి




సీఐ శ్రీనివాస్‌గౌడ్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శంకర్‌పల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తి నాయుడుపై చర్యలు తీసుకోవాలని శంకర్‌పల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను కించపరుస్తూ మాట్లాడిన రామ్మూర్తి నాయుడిపై కేసు నమోదు చేయాలని నాయకులు ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగపై భౌతిక దాడులు చేసి కొట్టి చంపమని పిలుపునిచ్చిన రామ్మూర్తిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా కో-ఆర్డినేటర్లు మద్దిలేటి మాదిగ, ప్రశాంత్ మాదిగ, క్యాసారం శంకర్‌రావులు డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో భానుప్రసాద్, వంశీ, శ్రీనివాస్, లక్ష్మయ్య, రాంచందర్, యాదయ్య, భిక్షపతి, శ్రీనివాస్, గొట్టయ్య, నర్సింలు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

పరిగిలో దొంగల భయం

వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

- పగలు రెక్కీ.. రాత్రి ఇళ్లలో చోరీలు
- పెరుగుతున్న చైన్ స్నాచింగ్‌లు
- పోలీసులకు చిక్కకుండా తస్కరణ
- కేసుల ఛేదనలో విఫలమవుతున్న పోలీసులు



పరిగిలోని ఓ ఇంట్లో దొంగల బీభత్సం(ఫైల్)

పరిగి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పరిగి పట్టణంలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వారం వ్యవధిలోనే పరిగి బస్టాండ్‌లో ఇద్దరు మహిళల నుంచి చైన్ స్నాచింగ్ జరిగింది. మరో వ్యక్తి వద్ద నగదు మాయం చేశారు. శుక్ర, శనివారాలు జరిగే సంతల్లో లెక్కలేకుండా దొంగతనాలు జరుగుతున్నాయి. కూరగాయల సంతలో చైన్ స్నాచింగ్‌లు, సెల్‌ఫోన్ దొంగతనాల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఏడాది కాలంలో దాదాపు 40 వరకు చిన్న, పెద్ద దొంగతనాలు జరిగాయి. వెంకటేశ్వరకాలనీ, కొడంగల్ చౌరస్తా, కాలనీలు, టీచర్స్ కాలనీలో పలు ఇళ్లలో దొంగతనాలు చోటుచేసుకున్నాయి. నిందితులను పట్టుకోవడం, కేసులు ఛేదించడంలో పోలీసులు విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రద్దీ ప్రదేశాల్లో..

రద్దీ ప్రదేశాల్లో చిల్లర దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నాయి. శని, ఆదివారాల్లో జరిగే సంతలు, రద్దీగా ఉండే బస్టాండ్లు, మార్కెట్లలో దొంగతనాలు సర్వసాధారణమయ్యాయి. నెల రోజులుగా దొంగతనాల ఘటనలు ఎక్కువయ్యాయి. ఇటీవల పట్టణంలోని ఆయా కాలనీల్లో గుర్తు తెలియని వ్యక్తుల సంచారంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లాలంటేనే జంకుతున్నారు. పరిగిలో పగలంతా గుర్తు తెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించి రాత్రి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. మార్కెట్‌లో సెల్‌ఫోన్‌లతోపాటు, జేబు దొంగతనాల సంఖ్య కూడా పెరుగుతున్నది. ఐదు నెలల్లో మార్కెట్‌లో పదుల సంఖ్యలో సెల్‌ఫోన్లు



ఇటీవల పరిగి బస్టాండ్‌లో చైన్‌స్నాచింగ్ బాధిత మహిళ

పోయాయి. చాలా మంది దగ్గర జేబులో నుంచి డబ్బులు కొట్టేసిన ఘటనలు ఉన్నాయి. పరిగి మార్కెట్‌లో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవరించిన సెల్‌ఫోన్‌లే కాదు, జెబుల్లో ఉన్న డబ్బులు కూడా మాయం కావడం ఖాయం. దొంగల భయానికి ప్రజలు మార్కెట్‌కు వెళ్లడానికే భయాందోళన చెందుతున్నారు. పలుసార్లు దొంగలను పట్టుకొని అప్పగించినా పోలీస్‌స్టేషన్‌కు తరలించి తర్వాత వదిలిపెడుతున్నారని పట్టణవాసులు వాపోతున్నారు.

గుడిసెలోకి వచ్చి ఎత్తుకెళ్లారు



మాది ధారూర్ మండలంలోని అంపల్లి. బతుకుదెరువు కోసం పరిగికి వచ్చాం. మైత్రీకాలనీలో గుడిసె వేసుకుని ఉంటున్నాం. నా భర్త వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. నేను ఇళ్లలో పనికి పోతాను. దొంగలు మా గుడిసెలోకి వచ్చి రెండు సెల్‌ఫోన్లు, బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులకు ఫిర్యాదు చేశాం. ఇప్పటివరకు పట్టించుకోలేదు. సెల్‌ఫోన్లయినా పట్టుకొని ఇప్పించాలని కోరుతున్నా.

- స్వరూప, మైత్రీకాలనీ, పరిగి

మార్కెట్‌లో సెల్‌ఫోన్ కొట్టేశారు



ఒక రోజు పరిగిలోని సంతలో కూరగాయలు కొంటున్నా. కూరగాయలు చూస్తుండగా నా జేబులో నుంచి సెల్‌ఫోన్ కొట్టేశారు. వెనుకకు తిరిగి చూసేసరికి పారిపాయారు. పోలీసులకు ఫిర్యాదు చేశాను. నిత్యం పరిగి సంతలో దొంగతనాలు, పోలీసులు నిఘా పెట్టి నియంత్రించాలి.

- రాజలింగం, రాపోల్, పరిగి

త్వరలోనే కేసులను ఛేదిస్తాం



దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. పరిగిలో జరిగిన దొంగతనాల కేసులను త్వరలోనే ఛేదిస్తాం. పరిగిలో నిరంతర నిఘా పెట్టాం. పగలు, రాత్రి గస్తీ కాస్తున్నాం. సెల్‌ఫోన్ దొంగలను పట్టుకొని బాధితులకు తిరిగి అప్పగిస్తున్నాం.

- ఎం.సంతోష్‌కుమార్, ఎస్ఐ, పరిగి

తెలంగాణ పరువు తీసిన కల్వకుంట్ల కుటుంబం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నందిగామలో బస్టాండు నిర్మాణానికి స్థల పరిశీలన



బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

నందిగామ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): కల్వకుంట్ల కుటుంబం అక్రమాలకు తెరతీసి దేశంలో తెలంగాణ పరువు తీసిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. కొన్ని రోజులుగా స్థానికులతో పాటు ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన.. నందిగామ మండల కేంద్రంలో బస్టాండు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం మండల కేంద్రంలో పర్యటించారు. ఈమేరకు బస్టాండ్ నిర్మాణానికి సంబంధించి స్థానిక నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు ఫోన్‌చేసి త్వరగా భూసర్వే చేసి బస్టాండ్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. త్వరలోనే నందిగామ మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, శివశంకర్‌గౌడ్, జంగ నర్సింలు, కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, కావి కృష్ణ, జంగయ్యగౌడ్, సి.నర్సింలు, పిట్టల రాములు, లింగంగౌడ్, అంజు యాదవ్, సుమన్, జంగయ్య, చిందం నర్సింలు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో, చదువులో ప్రతిభ కనబర్చాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ సహకారంతో నిర్వహిస్తున్న నందిగామ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక నాయకుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో వల్ల ఏకాగ్రతతో పాటు శారీరక ధృడత్వం లభిస్తుందన్నారు. చదువుతో పాటు క్రీడలు దినచర్యలో భాగం కావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, యువత నందిగామ మండలకేంద్రంలో క్రికెట్ మైదానంతో పాటు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, శివశంకర్‌గౌడ్, జంగ నర్సింలు, చంద్రపాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, కావలి కృష్ణ, నర్సింలు, పాండురంగారెడ్డి, మల్లేష్ నిర్వాహకులు కరుణాకర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, దార శ్రీను, సూరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు : కసిరెడ్డి



ఎమ్మెల్యే కసిరెడ్డిని సత్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నిరుపేదలందరికీ రేషన్‌కార్డులు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రభుత్వ పథకాల అమలు, అసంపూర్తి పనుల పూర్తిపై అధికారులతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల గూర్చి మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులు ఎవరైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని కసిరెడ్డి తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఆమనగల్లు మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు జగన్, ప్రభాకర్‌రెడ్డి, మానయ్య, బీచ్యనాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ కిషన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, బాబా, విజయ్‌రాథోడ్, తాళ్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



యాచారం, జనవరి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో ఏటా రూ.12వేల సాయమందిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. మండలంలోని మేడిపల్లికి చెందిన గడ్డం లక్ష్మయ్య కొంత కాలంగా దీర్ఘకాలిక వ్యాధితో నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితిని మేడిపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీశైలం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో రూ.2.50లక్షల ఎల్వోసీ మంజూరుకు సహకరించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జయప్రకాశ్, ఉపాధ్యక్షుడు బేత జంగయ్య కాంగ్రెస్ నాయకులు మోటె శ్రీశైలం, ముంతగణేష్, బండరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

పెద్దేముల్/తాండూరు రూరల్, జనవరి 19, (ఆంధ్రజ్యోతి): పోలీసులు, జర్నలిస్టుల మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పోలీసులు, జర్నలిస్టుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. మండలంలోని ఇందూరులోని మైదానంలో ఆదివారం ఈ మ్యాచ్ నిర్వహించారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇరుజట్ల మధ్య 16 ఓవర్లతో మ్యాచ్‌ను ప్రారంభించారు. పోలీసు జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. పోలీసు జట్టు కెప్టెన్‌గా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, ప్రెస్‌జట్టు కెప్టెన్‌గా డి.రామకృష్ణలు వ్యవహరించారు.

182 పరుగులు చేసిన పోలీస్ జట్టు

ఈ మ్యాచ్‌లో మొత్తం 16ఓవర్లలో పోలీసు జట్టు 6వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. ఫోర్లు, సిక్సులతో పోలీసులు మెరిపించారు. ఈ మ్యాచ్‌లు కరన్‌కోట్, బషీరాబాద్, పెద్దేముల్, యాలాల ఎస్ఐలు విఠల్‌రెడ్డి, శంకర్, శ్రీధర్‌రెడ్డి, గిరి మ్యాచ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జట్టు విజయానికి తోడ్పాటునందించారు. అనంతరం బరిలో దిగిన జర్నలిస్టుల జట్టు మొదటి నుంచి మంచి ఆటను ప్రదర్శించింది. ఫోర్లు, సిక్సులతో ఆటను ముందుకు సాగించింది. చివరకు 7వికెట్లు కోల్పోయి 134 పరుగులు సాధించింది. పోలీసు జట్టు అధిక పరుగులు చేసి విజయం సాధించింది. పోలీసు జట్టులో ఒక వికెట్‌తోపాటు 64 పరుగులు చేసిన నగేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నారు. ప్రెస్ జట్టులో బెస్ట్ బ్యాట్స్‌మెన్ నరేష్, బెస్ట్ బౌలర్ రవి, బెస్ట్ ఫీల్డర్లుగా ముఖ్తార్, నవీన్లు నిలిచారు. విజేతలు, రన్నర్లుగా నిలిచిన జట్లకు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్, సీనియర్ జర్నలిస్టులు వేణుగోపాల్‌రెడ్డి, వాసు, లింగేష్, భీంసేన్‌రావు, రాంచందర్, యాస వెంకట్‌రాంరెడ్డి, వడ్ల సంగమేశ్వర్, కొమిరెడ్డిపల్లి శాంతు, గోపాల్, ఎం.వెంకటేష్, జగన్నాథ్‌రెడ్డి, జావెద్, మహేష్, ట్రోఫీ, జ్ఞాపికలను అందజేశారు.

సింగపూర్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన దుద్యాల వాసి



దుద్యాల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): సింగపూర్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దుద్యాల వాసి కలిశారు. కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం ఈర్లపల్లి గ్రామ పరిధిలోని నాన్యనాయక్ తండాకు చెందిన డాక్టర్ కిషోర్‌కుమార్ ఆదివారం సింగపూర్‌లో సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

బసిరెడ్డిపల్లి వాసికి డాక్టరేట్



పీహెచ్‌డీ పట్టాను అందుకుంటున్న పద్మ

పరిగి,జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పరిగి మండలం బసిరెడ్డిపల్లి వాసికి డాక్టరేట్ వరించింది. బసిరెడ్డిపల్లికి చెందిన మదులపల్లి పద్మ 'రిగ్వేద-ప్రథమమాస్తక-ప్రథమ ద్వితీయాధ్యాయ యోహసాన-దయానంద్రిట్ భాష్యయో సుక్తష్య తులనాత్మక మధ్యయానం' అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ విద్యానంద్ ఆర్య పర్యవేక్షణంలో అధ్యయనం చేసింది. పద్మ పోస్టు గ్రాడ్యుయేట్‌లో సంస్కృతం, హిందీ సబ్జెక్టుల్లో గోల్డ్‌మెడల్ సాధించింది. పీహెచ్‌డీ పట్టాను ప్రొ.విద్యానంద్ ఆర్య చేతులమీదుగా డిగ్రీ పట్టాను అందుకుంది. ప్రవేశ పరీక్షలోనూ ఫస్ట్‌ర్యాంకు సాధించింది. యూజీసీ యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నిర్వహించే నెట్‌తోపాటు, నేషనల్ ఫెల్లోషిప్ ఫర్ ఓబీసీలోనూ ఎంపికైంది. పద్మ భర్త శ్రీశైలం కూడా గతంలోనే పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. భార్యభర్తలిద్దరూ పీహెచ్‌డీ చేయడం సంతోషకరంగా ఉందని వారు తెలిపారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు శ్రీహరి, రామ్మోహన్‌రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్

పరిగి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ముదిరాజ్‌ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌లు అన్నారు. పరిగి నియోజకవర్గం-2025 క్యాలెండర్‌ను వారి చేతుల మీదుగా ఆదివారం పరిగి శివారులోని డాక్టర్ జగన్మోహన్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.హన్మంత్‌ముదిరాజ్, డాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోయిని జగన్మోహన్, టి.రామస్వామి, ఎం.లాల్‌కృష్ణ, బి.పరశురాంరెడ్డి, బీఎస్ అంజనేయులు, బాబయ్య, రాంచంద్రయ్య, లక్ష్మయ్య, సత్యనారాయణ, బిచ్చన్న పాల్గొన్నారు.

శ్రీవర్ధన్‌రెడ్డికి కిషన్‌రెడ్డి సన్మానం



శ్రీవర్ధన్‌రెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న కిషన్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ వివేకానంద విద్యాసంస్థల కార్యదర్శి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్వహించిన లోక్‌మతన్ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకారం అందించిన విద్యాసంస్థల ప్రతినిధులతో పాటు శ్రీవర్ధన్‌రెడ్డిని కిషన్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు.

నిరుపయోగంగా ఎస్సీ కార్పొరేషన్
దుకాణాల సముదాయం



నవాబుపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గత 25 సంవత్సరాల కిందట నిర్మించిన ఎస్సీ కార్పొరేషన్ దుకాణ సముదాయాలు నిరుపయోగంగా మారాయి. కార్పొరేషన్‌కు సంబంధించిన దుకాణ సముదాయాలను వినియోగంలోకి తీసుకురావాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దుకాణ సముదాయాలు శిథిలావస్థలో ఉండటంతో వాటికి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొస్తే నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మరింత చేరువగా సహకారం

- కాశీంపూర్‌లో కొత్తగా సంఘం ఏర్పాటుకు ప్రతిపాదనలు



నవాంద్గీ సహకార సంఘ భవనం

బషీరాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పెట్టుబడికి రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించి సహకార సంఘాలు రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. ప్రతీ పంచాయతీకి ఒకప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండాలని, బహుళ సేవలు అందించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే మండలంలో నావాంద్గీ సహకార సంఘంతో పాటు మరో సంఘం కొత్తగా ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో కాశీంపూర్‌లో కొత్తగా సహకార సంఘం ఏర్పాటుకు పాలక వర్గం తీర్మానించి ప్రభుత్వానికి ప్రతిపాదించారు.

చేరువకానున్న సేవలు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మండలానికి ఒకటి ఉండటంతో రైతులకు దూరంగా ఉన్నాయి. ప్రస్తుతం నవాంద్గీ పీఏసీఎస్‌లో 4,106 మంది సభ్యులు ఉండగా, 1300 మంది రైతుల వరకు రుణాలు తీసుకున్నారు. దీంతో రుణాలు, విత్తనాలు, ఎరువుల కోసం రైతులు దూరప్రయాణం చేసి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కాగా కొత్తగా ఏర్పాటు కాబోతున్న సంఘంతో రైతులకు ఆ ఇక్కట్లు తొలగనున్నాయి. కొత్తగా ఏర్పాటయ్యే కాశీంపూర్ సహకార సంఘం పరిధిలోకి నీళ్లపల్లి, జలాల్‌పూర్, ఇస్మాయిల్‌పూర్, పర్వత్‌పల్లి, మర్పల్లి, నవాల్గ, భోజ్యానాయక్‌తండా, హంక్యానాయక్‌తండా, బాబు నాయక్‌తండా, గొట్టిగఖుర్దు, గొట్టిగకలాన్, కంసాన్‌పల్లి(ఎం), కాశీంపూర్, మల్కాన్‌గిరి, బద్లాపూర్, బద్లాపూర్‌తండా, కుప్పన్‌కోట్, రెడ్డిఘణాపూర్, మంతట్టి తదితర గ్రామాలున్నాయి. అయితే కొత్తగా కాశీంపూర్‌లో సంఘం ఏర్పాటు కానుండటంతో చుట్టుపక్కల గ్రామాల రైతులకు సేవలు మరింత చేరువకానున్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే కొత్త సంఘంలోకి ఆయా గ్రామాల పరిధిలోని రైతుల ఖాతాలను విభజించనున్నారు. ఈ కొత్త సంఘాన్ని అప్పట్లో కొనసాగిన పాత భవనంలో తాత్కాలికంగా కొనసాగించనున్నట్లు సమాచారం. ఈ విషయమై నవాంద్గీ పీఏసీఎస్ చైర్మన్ ఎ.వెంకట్‌రాంరెడ్డిని వివరణ కోరగా ప్రభుత్వ నిర్ణయం మేరకు కొత్త సంఘం ఏర్పాటు కాబోతున్నదని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆదేశాల మేరకు కొత్త సంఘం కోసం ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.

యువత క్రీడల్లో రాణించాలి


బషీరాబాద్: విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న అజయ్‌ప్రసాద్, ఎస్‌ఐ శంకర్

బషీరాబాద్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): యువత చదువుతో పాటు కీడల్లో రాణించాలని నవాంద్గీ పీఏసీఎస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, ఎస్‌ఐ వి.శంకర్ అన్నారు. బషీరాబాద్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరిగింది. ఈ టోర్నీలో బాజీగార్ టీం విజయం సాధించింది. టోర్నీలో గెలుపొందిన విజేతలకు స్పాన్సర్ అజయ్‌ప్రసాద్ స్థానిక ఎస్‌ఐ శంకర్‌తో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భస్సీలాల్, రవిప్రసాద్, మాజీ మండల యూత్ అధ్యక్షుడు రియాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేష్, రాథోడ్, నరేష్, శ్రీకాంత్, రాము, ముక్తార్, జగదీష్, ఇషాక్, శైబాజ్, రాఘు, తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని కలిగిస్తాయని కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు, కూర వెంకట్‌రాములు, దస్తప్ప, నర్సింహులు అన్నారు. మండలంలోని బాలంపేటలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు కోట్ల హన్మంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దౌల్తాబాద్: బాలంపేట్‌లో టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైభవంగా మైసమ్మ తల్లి బోనాలు


తాండూరు రూరల్: బోనాలతో ప్రదక్షిణ చేస్తున్న మహిళలు

తాండూరు రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) మండలంలోని కోటబాస్పల్లి గ్రామంలో ఆదివారం మైసమ్మ బోనాల జాతర నిర్వహించారు. గ్రామంలోని మహిళలంతా అమ్మవారికి బోనాలు సమర్పించి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగార్జున తాండూరు సిటీ కేబుల్ ఎండీ పి.నర్సింహారెడ్డి (బాబు), మాజీ వైస్ఎంపీపీ స్వరూపా వెంకట్‌రాంరెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వీరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నాగప్ప, ఎల్మకన్నె పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, నాపరాతి వ్యాపారి వి.వెంకట్‌రెడ్డి, డీలర్ నర్సింగ్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ మొగులప్ప పాల్గొన్నారు.

వైభవంగా కట్ట మైసమ్మ జాతర

తాండూరు: పట్టణంలోని విజ్ఞానపూరి కాలనీలో వెలసిన కట్ట మైసమ్మ అమ్మవారి జాతర వైభవంగా ప్రారంభమైంది. కౌన్సిలర్ మంకాల రాఘవేందర్ ఆధ్వర్యంలో పల్లకీసేవ స్థానిక భక్తులు నిర్వహించారు. మంకాల రాఘవేందర్ సతీమణి సరితతో కలిసి ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారికి జగదీష్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, బీజేపీ నాయకులు శాంత్‌కుమార్, హిందూ ధార్మిక పరిషత్ కన్వీనర్ గాజుల బస్వరాజ్, నాయకులు బసన్నలు దర్శించుకున్నారు.


అమ్మవారి పల్లకీసేవలో కౌన్సిలర్ రాఘవేందర్

డయాలసిస్ గుబులు

(5వ పేజీ తరువాయి)

మరో రూ.10 వేలు రానురానుపోను ఖర్చవుతుందని రోగులు వాపోతున్నారు.

ఆందోళన కలిగిస్తున్న రోగుల సంఖ్య

ఇటీవల డయాలిసిస్ రోగుల సంఖ్య పెరుగుతుంది. 14 ఏళ్ల పిల్లలు కూడా కిడ్నీ బాధితులు అవుతున్నారు. అధిక రక్త పోటు, డయాబెటిక్ నియంత్రణ లేకపోవడం, యూరిన్ ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలతో చాలా మంది కిడ్నీ బాధితులు అవుతున్నారు. గతంలో ఆస్పత్రికి 50 ఏళ్ల పైబడిన వారే డయాలిసిస్ కోసం వచ్చే వారు. ప్రస్తుతం 14 ఏళ్ల చిన్నారులు, యువకులు కిడ్నీ బాధితులు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యాధిగ్రస్తులకు తీవ్రమైన ఇబ్బందులుంటే తాండూరు డయాలసిస్ కేంద్రం నుంచి నేరుగా నిమ్స్ ఆస్పత్రి ప్రత్యేక వైద్య నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్య సేవలపై సలహాలు తీసుకుంటున్నారు. నిమ్స్ ఆస్పత్రి నుంచి నెఫ్రాలజిస్ట్ రోజువారీగా తాండూరు వైద్య సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు అందిస్తుండటం గమనార్హం.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక


బషీరాబాద్: మాసన్‌పల్లిలో రేషన్‌కార్డుల సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు


తాండూరు రూరల్: దరఖాస్తులు పరిశీలిస్తున్న తహసీల్దార్

బషీరాబాద్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని తహసీల్దార్ వై.వెంకటేష్, ఎంపీడీవో విజయ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని మాసన్‌పల్లి, అల్లాపూర్(బి) గ్రామాల్లో ఆదివారం క్షేత్రస్థాయిలో చేపడుతున్న రేషన్‌కార్డులు, వ్యవసాయేతర భూముల సర్వేలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డుల జాబితాలో పేర్లు ఉన్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వీరి వెంట రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లు గోవింద్, నవీన్ పాల్గొన్నారు.

తాండూరు రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను తహసీల్దార్ తారాసింగ్ పరిశీలించారు. ఎల్మకన్నె గ్రామంలో ఆదివారం వ్యవసాయేతర భూమిని పరిశీలించారు. అనంతరం సమీపంలో రేషన్ సర్వేను కూడా పరిశీలించారు. ఆయన వెంట వ్యవసాయాధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

చౌడాపూర్: చౌడాపూర్ మండలంలో కొత్త రేషన్ కార్డుల కోసం నిర్వహించిన సర్వేలో 697 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. అందులో 37 దరఖాస్తులు సరిగా లేకపోవడంతో అధికారులు తిరస్కరించారు. మొత్తం 697 మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. నాలుగు రోజులుగా రెవెన్యూ అధికారులు చౌడాపూర్ మండలంలోని గ్రామాల్లో సర్వే నిర్వహించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి పరిశీలిస్తామని తహసీల్దార్ ప్రభు తెలిపారు.

రేపటి నుంచి గ్రామసభలు

పూడూరు: ఈనెల 21 నుంచి(రేపు) 24వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పాండు తెలిపారు. ఈ సభల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆతీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల గురించి ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


వాహనదారుడికి పువ్వు ఇస్తున్న ఎస్‌ఐ అరుణ్‌కుమార్‌గౌడ్

నవాబుపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నవాబుపేట ఎస్‌ఐ అరుణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని మైతాప్ ఖాన్‌గూడ చౌరస్తాలో ఆదివారం పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులకు మర్యాదగా పువ్వులు ఇచ్చి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. పోలీసు సిబ్బంది యాదగిరి, మైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి


అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ప్రీతం

ఘట్‌కేసర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): యువత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని అన్నిరంగాల్లో రాణించేందుకు ముందుకు సాగాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం అన్నారు. ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధ భారత్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్‌కు నివాళి కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎదులాబాద్ రోడ్డులో గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కుర్రి మహేష్, దాసు, మీసాల మల్లేష్, మైసయ్య, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

పాఠశాలకు లోకమంథన్ అవార్డు


అవార్డును అందుకుంటున్న పాఠశాల ప్రిన్సిపాల్ రాజ అరుణ్

దౌల్తాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): గోకఫస్లాబాద్ గ్రామంలోని న్యూ మాస్టర్ మైండ్ పాఠశాలకు లోకమంథన్ 2024 సక్సెస్ మీట్ అవార్డు వరించింది. పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి గురుకులాల్లో ఎక్కువ సీట్లు సాధించడంతో లోకమంథన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని స్టాండ్లీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో అందించినట్లు ప్రిన్సిపాల్ రాజ అరుణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సతీశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

వార్డు ప్రజలకు రుణపడి ఉంటా


రమేశ్ యాదవ్ దంపతులను సన్మానిస్తున్న స్థానికులు

మేడ్చల్ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సేవ చేసే సౌభాగ్యం కల్పించిన వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని మేడ్చల్ మున్సిపల్ వైస్‌చైర్మన్ రమేశ్‌యాదవ్ అన్నారు. ఈనెల 27వ తేదీన మున్సిపల్ పాలక వర్గం పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 19వ వార్డు ప్రజలు స్థానిక ఎస్ఎన్‌జీ పాఠశాలలో ఆదివారం వైస్‌చైర్మన్ రమేశ్ దంపతులను సన్మానించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

కొడంగల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కార్గిల్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధీరాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి పట్టణంలోని ఓంశాంతి భవనం బ్రహ్మకుమారీ పరిమళ విరాళమిచ్చారు. ఆమె ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.25వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.

శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర

కులకచర్ల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల నుంచి శ్రీశైలానికి గురుస్వామి శివానంద ఆధ్వర్యంలో 200 మంది శివస్వాములు ఆదివారం పాదయాత్రగా బయల్దేరారు. బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు ప్రహ్లాద్‌రావు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గుడాల వెంకటేశ్ స్వాములను సన్మానించారు.

నిలువ నీడ కరువు

- దుద్యాలలో బస్‌షెల్టర్లు లేని దుస్థితి
- ప్రధాన కూడళ్లలోనూ కనిపించని వైనం
- ప్రయాణికులకు తప్పని పాట్లు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

దుద్యాల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో బస్‌షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో మండే ఎండలు, వర్షాకాలం భారీ వర్షాలు కురిసినప్పుడు ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం. బస్సు కోసం ఎదురుచూసే వారికి ఉండటానికి నిలువ నీడలేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో చెట్లను, రోడ్డు పక్కన ఉన్న దుకాణాలను ఆశ్రయిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని లగచర్ల, ఈర్లపల్లి, హస్నాబాద్, పోలెపల్లి, హకీంపేట్ తదితర గ్రామాల స్టేజీల దగ్గర బస్‌షెల్టర్లు లేవు. లగచర్ల స్టేజీ దగ్గర ఉన్న బస్సు షెల్టర్‌పైకప్పు పోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా మారింది. అదే విధంగా దుద్యాల గేటు స్టేజీ దగ్గర ఉన్న బస్‌షెల్టర్ చిన్నదిగా ఉండటంతో నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా అధికారులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే బస్‌షెల్టర్‌లను నిర్మించాలని కోరుతున్నారు.


లగచర్లలో బస్‌షెల్టర్ దుస్థితి


లగచర్లలో బస్‌షెల్టర్ లేకపోవడంతో ఎండలో నిల్చున్న ప్రయాణికులు

బస్‌షెల్టర్ నిర్మించాలి



మా గ్రామానికి మూడు, నాలుగు బస్సులే నడుస్తుంటాయి. ప్రైవేట్ వాహనాల కోసం గంటల తరబడి రోడ్డుపై నిలబడాల్సి వస్తుంది. ఎండకు, వర్షానికి తడుస్తూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బస్సు షెల్టర్ నిర్మించాలి. - బాబు, లగచర్ల

క్రైం కార్నర్

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య


జితేందర్ (ఫైల్)

వికారాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ మునిసిపల్ పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరిలిలా ఉన్నాయి. మునిసిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన జితేందర్(32) తన వ్యవసాయ పొలం వద్ద శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో పశువుల షెడ్డుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి వికారాబాద్ మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం జితేందర్ మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అదుపు తప్పి డీసీఎం బోల్తా

- 15 మందికి తీవ్ర గాయాలు
- ఆరు బైక్‌లు ధ్వంసం


బైపాస్‌రోడ్డులో అదుపు తప్పిన డీసీఎం


ఆస్పత్రిలో క్షతగాత్రులు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): డీసీఎం బోల్తా పడిన ప్రమాదంలో 15మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అడ్మిన్ ఎస్‌ఐ భైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన బాలయ్య నగరంలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఉంటున్నాడు. శనివారం సాయంత్రం పొట్టొల బాలయ్య తన మనువరాలు పుట్టువెంట్రుకలు తీయడానికి కుటుంబసభ్యులు, బంధువులు 35 మందితో కలిసి యాదగిరిగుట్టకు డీసీఎం వ్యాన్‌లో వెళ్లారు. పుట్టువెంట్రుకలు తీసుకోని తిరిగి ఆదివారం సాయంత్రం ఇంటికి వస్తుండగా ఘట్‌కేసర్ బైపాస్‌రోడ్డులోని మైసమ్మగుట్ట సమీపంలో డీసీఎం వ్యాన్ బ్రేకులు ఫెయిల్ కావడంతో రోడ్డుపై ఉన్న దాదాపు ఆరు బైకులను ఢీకొట్టి సర్వీసురోడ్డులో పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం వ్యాన్‌లో ఉన్న ఎనిమిది మందికి, రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఎదులాబాద్‌కు చెందిన మంజుల, చందన, విగ్నేష్, భవ్యశ్రీ, యశ్వంత్‌లతకు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ జంగయ్యాచారి అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం పలువురిని నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి, మరికొంత మందిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. డీసీఎం వ్యాన్‌ను పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్‌ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): కారు బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ రాజువర్మ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోచారం మున్సిపాలిటీ, అన్నోజిగూడ రాజీవ్‌గృహకల్పకు చెందిన బత్తిన ఈశ్వర్ (40) తన భార్య రేణుకతో కలిసి బైక్‌పై శనివారం నారపల్లిలోని ఎంజేఆర్ మాల్‌లో సినిమాకు వెళ్లారు. తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుండగా అన్నోజిగూడ వద్దకు రాగానే బైక్‌ను వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భర్త ఈశ్వర్ తలకు బలమైన గాయం కాగా భార్య రేణుకకు స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించి వారిని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించగా ఈశ్వర్ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అమలును కోరుతూ ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'లక్ష డప్పులు, వేయి గొంతుకలు మహాప్రదర్శన'ను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు సోమశేఖర్ అన్నారు. కొడంగల్‌లో ఎమ్మార్పీఎస్, వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. లక్ష డప్పులు, వేయి గొంతుకలు మహాప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా మంగళవారం కొడంగల్‌లో నియోజకవర్గంలోని కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల్లోని ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కె.దస్తప్ప, వాది దాము, ప్రవీణ్, ఆర్.అంజి, యం.శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత


సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దోమ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శివారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్డె పద్మకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.లక్షా 2వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు వైద్య చికిత్సల కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ అందించి ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చిన్నయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పి.సత్యానారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాహెబ్‌ఖాన్, భీమయ్య పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

మేడ్చల్ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లి పరిధిలోని కండ్లకోయ, గుండ్లపోచంపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.